క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

గన్నేరువరం: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బీజేపీ నాయకులు, గునుకులకొండాపూర్ మాజీ సర్పంచ్ సొల్లు అజయ్‌వర్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుండ్లపల్లిలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు గన్నేరువరంతో పాటు ఇతర కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందని, కేంద్రాలు ప్రారంభకాకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని, కొనుగోలులో కొర్రీలు పెట్టకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

సన్మానం



సన్మానం చేస్తున్న మున్నూరుకాపులు

గన్నేరువరం: గన్నేరువరం గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్‌తోపాటు ఇతర సభ్యులు శ్రీధర్‌గౌడ్, తిరుపతిగౌడ్, మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాములుగౌడ్‌లను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొడ్డు సునీల్, జిల్లా నాయకులు కటకం తిరుపతి, కొలుపుల రవీందర్, వేణు, మహేందర్, పుల్లెల నరేందర్, వేణు, చిగురు అంజయ్య, మంగరాపు లక్ష్మణ్, శ్రీరామ్ శ్రీనివాస్, ముంజం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందిస్తున్న దాతలు

గంగాధర: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నవారికి ఆదివారం దాతలు ఆర్థికసాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన మడ్లపల్లి ప్రణయ్, ప్రవళిక రోడ్డు ప్రమాదంలో గాయపడగా వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి రూ.పదివేలు, గంగాధర లయన్స్ క్లబ్ సభ్యులు రూ.ఐదువేలు అందజేశారు.

ర్యాలపల్లిలో...

మండలంలోని ర్యాలపల్లి గ్రామానికి చెందిన వేముల మహేశ్ కుటుంబానికి కరీంనగర్ వైండింగ్ అసోసియేషన్ తరుపున రూ.ఇరవై వేలు అందించారు. మహేశ్ మోటార్ వైండింగ్ పనిచేస్తుండగా కరంట్ షాక్‌కు గురై ఉపాధి కోల్పోయాడు. బాధిత కుటుంబానికి అండగా వైండింగ్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి సాయం చేశారు. బాధితుడి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు.

నియామకం

గన్నేరువరం: జంగపల్లి ఎక్స్‌రోడ్డు ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన అనుమాండ్ల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జేఏసీ సభ్యుడు సొల్లేటి ఆంజనేయులు ఆధ్వర్యంలో యూనియన్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అమ్మిగల్ల జెంట్స్, ప్రధాన కార్యదర్శిగా బోయిని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా దాసరి కనుకయ్య, కోశాధికారిగా పిస్క నరేందర్, కార్యవర్గ సభ్యులుగా అమ్మిగల్ల వేణు, బొజ్జ మహేశ్, జంపి, మహంకాళి పర్శరాం, సుదగోని వెంకటేష్, అమ్మిగల్ల అజయ్ నియామకమయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ మల్లేశం కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం నూతన కార్యవర్గసభ్యులను శాలువాతో సన్మానించారు.

నూతన కార్యవర్గం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రంగాపూర్ గ్రామ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు అధ్యక్షతన ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా బండ ఇసాక్, ఉపాధ్యక్షులుగా బొడ్డు సుమన్, బండ చొక్కయ్య, కార్యదర్శిగా బొడ్డు ప్రవీన్, సంయుక్త కార్యదర్శులుగా బొడ్డు దేవదాసు, ప్రచార కార్యదర్శిగా బండ శ్రీనాథ్, కోశాధికారిగా ఇల్లందుల కుమార్, కార్యవర్గ సభ్యులుగా బొడ్డు లింగయ్య, మొగిళి బండ కుమార్, రవిలు ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వంతడుపుల బాబు, వరంగల్ జిల్లా కన్వీనర్ చదిరం సారంగం, డివిజన్ నాయకులు రాంసారయ్య పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్..

చొప్పదండి: చొప్పదండి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా గుంటి ఎల్లయ్య, కార్యదర్శిగా ఆవుల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా నలుమాచు కాశీనాథం, మేడి మల్లేశం, సహాయ కార్యదర్శిగా జాతరగొండ పర్వతాలు, మండల రాజిరెడ్డి, కోశాధికారిగా కటుకం మల్లికార్జున్, ముఖ్య సలహాదారులుగా కొల్లూరి ఆనందం, తొడుపునూరి లక్ష్మయ్య, మాడూరి శ్రీనివాస్, ఎనిమిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

దరి చేరని సంక్షేమం

- గాలిలో దీపంలా అసంఘటిత కార్మికుల జీవితం
- కార్మిక సంక్షేమ మండలి పథకాలపై కొరవడిన అవగాహన



హుజూరాబాద్ శివారులోని రైస్‌మిల్లులో పనిచేస్తున్న కార్మికులు

హుజూరాబాద్‌రూరల్: అవగాహన కొరవడటంతో కార్మికులకు సంక్షేమ ప్రయోజనాలు చేకూరడం లేదు. కార్మికులు తమ వాటాగా రూ.రెండురూపాయలు, పనిచేసేసంస్థ రూ.ఐదు రూపాయలు ఏడాదికోసారి కార్మిక మండలి నిధికి చెల్లిస్తే కొంత లబ్ధి చేకూరుతుంది. కానీ అవి చెల్లించకపోవడంతో సంక్షేమ ప్రయోజనాలు కార్మికుల దరి చేరడం లేదు. కార్మిక మండలి ద్వారా చెల్లించే ప్రోత్సాహకాలే తక్కువనుకుంటే వాటికి నోచుకోలేని అసంఘటిత కార్మికులు ఎందరో ఉన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, మోటరు రవాణా సంస్థలు, సహకార సంఘాలు, పొరుగు సేవల సిబ్బంది, ప్రైవేట్ విద్యా, వైద్య సంస్థలు, జిన్నింగ్ పరిశ్రమలు సహా అన్నిరకాల దుకాణాల్లో పనిచేసే కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా 1987 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టం అందుబాటులోకి వచ్చింది. 2014లో తెలంగాణ కార్మిక సంక్షేమ మండలిగా రూపాంతరం చెందినా కార్మికుల సంక్షేమం గాలిలో దీపంలా మారింది. కార్మికుల వివాహ కానుక, విద్యా ప్రోత్సాహకాలు, దివ్యాంగులైన కార్మికుల పిల్లలకు వివిధ రకాల ప్రయోజనాలు, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స ఖర్చు, ప్రమాద, సహజ మరణాల్లో అందించాల్సిన పరిహారం నామమాత్రంగా మారింది.

పట్టింపు శూన్యం

కార్మిక సంక్షేమ మండలి ద్వారా ప్రభుత్వం అమలు చేసే పథకాలపై అవగాహన కొరవడింది. కార్మికుడు, సంస్థ కలిసి ఏడాదికి ఏడురూపాయలు కార్మిక మండలి నిధికి చెల్లిస్తే ప్రభుత్వం అమలు చేసే ప్రోత్సాహకాలను పొందటానికి ఆస్కారముంటుంది. కార్మికశాఖ సహా వివిధ సంస్థలు పట్టించుకోకపోవడంతో పథకం సరిగా అమలు కావడం లేదు. జిల్లాలోని ప్రైవేట్ పరిశ్రమలు, ఇతర సంస్థల్లో ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారనేది నిర్దిష్టంగా తేలటం లేదు. కార్మికశాఖలో పేరు నమోదు చేసుకున్న వివరాల ప్రకారం హుజూరాబాద్ డివిజన్ వ్యాప్తంగా సుమారు ముప్పై వేల మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. మిగిలిన పరిశ్రమలు, సంస్థల పేర్ల నమోదు పట్టింపు లేని అంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో కార్మికుడు వాటాగా రూ.ముప్పై, సంస్థ వాటా రూ. డెబ్బై చొప్పున ఏడాదికి రూ. వంద చెల్లించడంతో కార్మికులకు భరోసా లభిస్తోంది. దీర్ఘకాలిక వ్యాధులకు రూ.యాభైవేలు, ప్రమాదంలో మరణిస్తే రూ.ఐదులక్షలు, అంగవైకల్యానికి రూ.రెండున్నర లక్షలకు సాయం అందుతోంది. ఏపీలో అమలు చేసినట్లు తెలంగాణలో అమలు చేస్తే కార్మికులకు మేలు జరుగుతుంది. కార్మికశాఖలో దుకాణం పేరు నమోదై ఉంటే కార్మికులు దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు రూ.ఇరవై, ప్రమాదంలో చనిపోతే రూ.ముప్పై, సహజ మరణం రూ.పది, అంత్యక్రియలకు రూ.ఐదు, అంగవైక్యలానికి రూ.పది నుంచి ఇరవై వేల సాయం పొందొచ్చు. పెళ్లికానుక రూ.పదివేలు, ప్రసూతికి రూ.ఐదువేలు, పిల్లల ఉపకార వేతనాలుగా వెయ్యి నుంచి రూ.రెండువేలు పొందే వీలుంది.

ప్రయోజనాలు అందాలి



కార్మిక మండలి ద్వారా అందే ప్రయోజనాలు మాకు అందాలంటే అధికారులు చొరవ తీసుకోవాలి. సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి వారు చెల్లించాల్సిన వాటా, మేము చెల్లించాల్సిన వాటా ప్రతినెలా చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుంది.

– బంటు కుమార్, రైస్‌మిల్లు కార్మికుడు, హుజూరాబాద్

అవగాహన కల్పించాలి



కార్మిక సంక్షేమ నిధి చట్టంపై కార్మికులకు అవగాహన కల్పించాలి. పనికి తగ్గ వేతనం కూడా పొందలేకపోతున్నాం. ప్రమాదం జరిగితే మాలాంటి కార్మికుల పరిస్థితి ఏంటి. కార్మిక మండలి కింద ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి.

– బొడ్డు రాజు, సీపీఐ మండల కార్యదర్శి, హుజూరాబాద్

లేబర్ లైసెన్స్ తీసుకోవాలి



షాపుల యాజమానులు లేబర్ లైసెన్స్ తీసుకోవాలి. యాజమాన్యం వాటాను చెల్లిస్తూ, తమ సంస్థలో పనిచేసే కార్మికులు సైతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడు ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలు అందుతాయి. వాటా చెల్లింపునకు యాజమాన్యాలు ముందుకు రావాలి.

– బి.చందన, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, హుజూరాబాద్

పార్టీకి కార్యకర్తలే పునాది



పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్‌తో మాట్లాడుతున్న హరీశ్‌రావు

- మీరు బాగుంటేనే పార్టీకి బలం
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- దేవేందర్‌రెడ్డి, రమేశ్‌ను అభినందించిన మాజీ మంత్రి హరీశ్‌రావు

తిమ్మాపూర్: పార్టీలకు కార్యకర్తలే పునాది.. కార్యకర్తలు బాగుంటే పార్టీ బలంగా ఉంటుందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఆదివారం బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గ అలయ్ బలయ్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా రసమయి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటుందని, కేసీఆర్ మాట రసమయి పాట ఒక్కటే అని, 14 ఏళ్లు తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డామని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ తెచ్చుకున్నాం అందులో భాగంగానే మానకొండూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. కొంతమంది పనిగట్టుకొని సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేస్తున్నారని, ప్రశ్నించిన కార్యకర్తలపై అక్రమకేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కలెక్షన్ల సత్యనారాయణ అని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. ప్రతీ కార్యకర్త, గ్రామశాఖలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.



మాజీ మంత్రి హరీశ్‌రావును సన్మానిస్తున్న కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి

దేవేందర్‌రెడ్డి, రమేశ్ కష్టపడండి

కార్యక్రమం అనంతరం తిమ్మాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ ఇంటికి చేరుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాసేపు మండలంలోని నాయకులతో ముచ్చటించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని ఆరా తీశారు. అనంతరం పార్టీ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అన్ని మండలాల్లో కంటే తిమ్మాపూర్ మండలం బలంగా ఉండడానికి నాయకులతో పాటు మీరిద్దరూ ప్రధాన కారణమంటూ పొగుడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఇనుకొండ జితేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రామడుగు: గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన భార్య మృతిచెందింది. ఆదివారం బీజేపీ నాయకులు కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌యాదవ్, మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి రాంకిషన్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం రాత్రి విష్ణు కుటుంబ సభ్యులను పరామర్శించారు. విష్ణు భార్య రమ్యకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి, మాజీ ఎంపీపీలు హరీశ్, నర్సింగరావు, నాయకులు రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, అజయ్‌రెడ్డి, బాపురాజు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక: మండలంలోని చల్లూరు మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని ఎస్సై తోట తిరుపతి అన్నారు. చల్లూరు శివారులో పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఓనర్ సంపత్‌రెడ్డి, డ్రైవర్ అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

గీత కార్మికుడికి గాయాలు

చొప్పదండి: మండలంలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన గీత కార్మికుడు మడ్డి లక్ష్మయ్య(58)ఈతచెట్టుపై నుంచి పడటంతో తీవ్ర గయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు. శనివారం సాయంత్రం వృత్తిలో భాగంగా చెట్టు ఎక్కుతుండగా జారి పడటంతో స్థానికులు కరీంనగర్‌కు తరలించారు. గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం అధ్యక్షుడు పర్శరాంగౌడ్ కోరారు.

మాజీ ప్రజాప్రతినిధికి దేహశుద్ధి, మందలింపు

మానకొండూర్: మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళను తిమ్మాపూర్ మండలంకు చెందిన మాజీ ప్రజాప్రతినిధి చెరబట్టడంతో గ్రామస్తులు దేహశుద్ధి చేసి మందలించినట్లు సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతోంది. విషయంపై ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

ఏడు గొర్రెలు మృతి

మానకొండూర్: మండలంలోని లలితాపూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని కారు ఢీకొని ఏడు గొర్రెలు మృతి చెందాయి. నారాయణ పేట జిల్లాకు చెందిన సాయిలు గొర్రెలను ఆదివారం రాత్రి రోడ్డు వెంబడి తీసుకెళ్తుండగా పచ్చునూర్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది.

మాతృభాషలో విద్యాబోధన జరగాలి



మాట్లాడుతున్న నాగుల భిక్షపతి

హుజూరాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర సహాధ్యక్షుడు నాగుల భిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్కూల్ అసిస్టెంట్స్, భాషా పండితుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక విద్య తెలుగులో కొనసాగించాలని, జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా శాఖాధ్యక్షుడు చైతన్య, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, మండల శాఖ అధ్యక్షుడు దేవరం పవన్‌ప్రసాద్‌శర్మ, ఆలేటి లక్ష్మణ్ ఇల్లందకుంట మండల శాఖాధ్యక్షుడు సంపత్ ప్రకాశ్, ఉడుత సంపత్, బొరగాల మొగిళి, కుమార్, సురేష్ తదితరులున్నారు.

ఒకరిపై కేసు

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లికి చెందిన ఎండీ అష్రఫ్‌పై కేసు నమోదుచ చేశామని ఎస్సై తాండ్ర నరేశ్ తెలిపారు. కొంతకాలంగా ప్రేమ పేరుతో వెంట పడుతూ వేధిస్తున్నాడని, ఒప్పుకోకపోవడంతో ఆదివారం ఎంగేజ్‌మెంట్ జరుగుతుంటే గతంలో తనతో దిగిన ఫొటోలను చూపెడుతూ పెళ్లి సంబంధం చెడగొట్టాడని, గుండ్లపల్లికి చెందిన యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రామడుగు: గోదావరిఖనిలో నిర్వహించిన జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ కరాటే పోటీల్లో మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థి కాసారపు శ్రీవైష్ణవిగౌడ్ అండర్ -17, అక్షర పాఠశాల విద్యార్థులు కమటం అద్వైత అండర్-14, జాపతి రక్షిత అండర్-17 విభాగంలో బంగారు పతకాలను సాధించి రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరాటే మాస్టర్స్ కె. వసంత్‌కుమార్, క్యాస రాజశేఖర్, సుంకె రాజు తెలిపారు. గోదావరిఖని ఏసీపీ రమేశ్ బంగారు పతకాలు, సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.

ఎమ్మెల్యే సత్యం అభినందన



అక్షరను అభినందిస్తున్న ఎమ్మెల్యే సత్యం

రామడుగు: జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో మూడో స్థానం సాధించిన మండల కేంద్రానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి మామిడి అక్షరను క్యాంపు కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం అభినందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, మాజీ ఎంపీపీలు జవ్వాజీ హరీశ్, వీర్ల నర్సింగరావు, మామిడి వెంకటేశ్ పాల్గొన్నారు.



సాక్షి స్పందన

జమ్మికుంట: పట్టణంలోని 30వ వార్డులో ఐసీఐసీఐ బ్యాంక్ ఎదుట మిషన్ భగీరథ ఆన్ ఆఫ్ నల్లా కోసం సంపు నిర్మాణం చేసి రోజులు గడుస్తున్నా పైకప్పు వేదయం మరిచారని ఈనెల 12న సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, అధికారులు పైకప్పు వేశారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9393557752

రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పంజాల వెంకటయ్య

హుజూరాబాద్‌రూరల్: రిటైర్డ్ కార్మికుల సమస్యలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పంజాల వెంకటయ్య కోరారు. ఆదివారం పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 35 సంవత్సరాలు ఆర్టీసీలో పని చేసి రిటైర్‌మెంట్ అయినవారికి బెనిఫిట్స్ ఇవ్వడంలేదన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి టి.సంపత్ కుమార్, కోశాధికారి పందరి, నాయకులు రవీందర్, ప్రభాకర్,మల్లారెడ్డి, ఈవీఆర్ నరసయ్య పాల్గొన్నారు.

టికెట్ ధరలో వ్యత్యాసం.. ప్రయాణికుల ఆగ్రహం



హుజూరాబాద్ డిపో జారీ చేసిన రూ. 50 టికెట్



జగిత్యాల డిపో జారీ చేసిన రూ. 60 టికెట్

హుజూరాబాద్‌రూరల్: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్టీసీ సంస్థ టికెట్ల జారీలో మాత్రం జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రెండి డిపోల మధ్య రేటు వేర్వేరుగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయాలని పలువురు ఆదివారం వాపోయారు. హుజూరాబాద్ నుంచి హన్మకొండకు హుజూరాబాద్ డిపోకు చెందిన బస్సు కండక్టర్ రూ.50 టిక్కెట్ జారీ చేశాడు. తిరుగు ప్రయాణంలో జగిత్యాల డిపోకు చెందిన బస్సులో హుజూరాబాద్ వస్తుండగా కండక్టర్ రూ.60 టిక్కెట్ జారీ చేయటంతో కంగుతిన్నారు. కండక్టర్‌ను ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణంతో పరిమితికి మించి మహిళలు ప్రయాణిస్తున్న వేళ.. ఆడపాదడపా బస్సు ఎక్కుతున్న పురుషుల నుంచి అధిక డబ్బులు వసూలు చేయటం సరికాదని, సంబంధిత అధికారులు న్యాయం చేయాలని కోరారు.



హుజూరాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల నిరసన

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నిరసన తెలిపారు. అధికారంలోకి రాకముందు రైతులకు అండగా ఉంటామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను చిన్నచూపు చూస్తోందని మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యర్తలు, నాయకులు అన్నారు. ఖరీఫ్ రైతుభరోసా ఎగవేతకు నిరసనగా కార్యక్రమం చేపట్టామన్నారు. కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు.



గంగాధర: ధర్నాలో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



శంకరపట్నం: కేశవపట్నంలో నల్లబ్యాడ్జీలతో ర్యాలీ



ఆటోట్రాలీ యూనియన్ కమిటీ, సభ్యులు

ఆటో ట్రాలీ యూనియన్ కమిటీ

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామ ఆటో ట్రాలీ యూనియన్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆవుల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా బండి రంజిత్, క్యాషియర్‌గా అనిల్, కార్యవర్గ సభ్యులుగా పైతరి కుమార్, రాకేశ్, లింగారెడ్డి, రాజును ఎన్నుకున్నారు.